చందాదారులకు—

జనవరి 14 తేది సంక్రాంతి మహాసంక్రమణం సెలవులవల్ల ప్రచురించలేదు. ఈ సంచికయు ముందుగా తేలుపుతున్నాము. ఆ వారపత్రిక వెలువరించలేదని వ్రాయువారు గమనించవలెను.—

కోవూరు తాలూకా చందాలు వసూలుకు భూపతి అదెయ్య గారిని నియమించాము. వారి పరంగా యివ్వవలెను.

—మేనేజరు.

జమీన్ రైతు

4—2—38.

## అమ్మయ్యా! బ్రతికాం.

గున్నుగారిపోయిన ఋణ విరామ చట్టం ప్రకటించిపూర్తిగానాల్గుమాసాలు దాటింది. తదాది ఋణగ్రస్థులైన రైతులు అట్టులెత్తుకొని రెప్పవాల్చక చూస్తూనే యున్నారు అహోరాత్రమ్ము.

ఈలోపల ధనవంతులు జమీందారీ పక్షంవారు ఏకమైచేసిన కుట్రలు, ప్రగల్భాలు, బెదిరింపులు, వర్ణనాతీతం. ఈ ఋణబిల్లు అప్పురచేంబరు మెట్లెక్కినాను గూడ యీ కుట్రలు సాగి స్వపక్షంలో పొరపులు పుట్టించేంతవరకు వచ్చింది.

ఇదంతా ఆలస్యంవల్ల జరిగిన పరిణామం. ఈలాంటిబిల్లులు ప్రారంభించిన మరుక్షణమందే చట్టము చేసితీరవలె. అట్లు చేయనందున యీచట్ట విషయంలో రైతులకు తీరనిఅపకారం వాటిల్లింది. ఋణవిరామ చట్టానికి- ఋణ పరిష్కారచట్టానికి- సెలెక్టుకమిటీ పరిష్కారానికి- చివరనిర్ణయానికి చాలాభేదాలు ఏర్పడ్డవి. రానురాను చట్టంయొక్క ఆశయమే మారిపోయింది. ఆలస్యమైనందున ఆందోళనా రహస్యాలెరిగిన ధనిక- జమీందారీవర్గంవారు బిల్లును పూర్తిగా తమప్రక్కకు తిప్పుకున్నారు. అందువల్లనే ప్రతికూలపక్షంవారు శాసన సభలోగూడా తిరుగా ఏదో ఒక నెపంతో కాలయాపన చేయటానికి సమకట్టారు. ఈకుయుక్తిని చివరకు గమనించిన ప్రధానామాత్యులు యుక్తి యుక్తంగా ప్రవర్తించి ఈనాటికైనా ఈచట్టాన్ని యీరూపంతో బైటపెట్టగలిగినందులకు మాధన్యవాదాలు.

కాని యీచట్టం ఏపక్షంవారిని ఉద్ధరించడానికని సృష్టించారో ఆపక్షంవారికి యిదియేమీ చాలినంత ఉపకరించకపోవటం విచారకరం.

1932 సం॥ దరిమిల్లా ఋణాలకు రు 5/వడ్డీని అనుమతించారు- అంతకు క్రితం బాకీలకు యిచ్చిన చెల్లులు వడ్డీ క్రింద చెల్లువేసుకోమన్నారు- ప్రస్తుత వడ్డీరేటు నూటికి రు 6-4-0 లని నిర్ణయించారు- జమీందారీలలో 1346-47 ఫసలీల బాకీలు పూర్తిగా చెల్లిస్తేనేగాని 1345 ఫసలీకిని అంతకుపూర్వపు బకాయీలును రద్దుకావన్నారు- అప్పటికీ గూడ డిక్రీలో అనుమతించిన ఖర్చులున్నూ, సగం సెస్సులున్నూ కట్టమన్నారు. యీముఖ్యమార్పుల తల్లక్రిందు వల్లబిల్లుయొక్క ప్రయోజనం అడుగంటిపోయింది.

ఇంతటికీ ఆలోచిస్తే ప్రజాసామాన్యం కంటే ధనికుల, జమీందారులకే, ప్రభుత్వం లొంగిపోయిందని చెప్పకతప్పదు. అంటే- ప్రజాసామాన్యానికి ప్రభుత్వం మీద పలుకుబడి లేదన్నమాట. కావున్నే రైతుల, ప్రజాసామాన్యుల, కోర్కెలకంటే జమీందారుల ధనికవర్గంవారి కోర్కెలనే వారుఆదరించవలసివచ్చింది. ఇదీ! నేటిమంత్రివర్గపు తత్వమన్నమాట. అంటే మనం శాసనసభలకంపిన ప్రతినిధులు హెచ్చుమంది ప్రజాసామాన్యుల కోర్కెల తీర్పతగినవారు కాదేమోనని గూడా ఆలోచించవలసి యుంటుంది. రైతులు సామాన్యప్రజలు, తమ ప్రతినిధులను, మంత్రివర్గాన్ని, లొంగదీసుకునేశక్తి లేనివారనే భావించవలసి యుంటుంది.

మున్ముందు భావి భాగ్యోదయం, రైతుల ఆందోళనమీదనే- రైతుల తీవ్ర ప్రతిఘటనమీదనే ఆధారపడి యున్నదని నమ్మవలసియుంటుంది.

కావున రైతులోకమంతా ప్రత్యేక సంఘాలు పెట్టుకొని, కాంగ్రెసులోచేరి కాంగ్రెసులో లీనమై కాంగ్రెసు హృదయాన్ని పట్టుకొంటేనేగాని మున్ముందు మోక్షంలేదు.

కాంగ్రెసుసంస్థకు 60 మైళ్లదూరాన నిల్చుకున్న రైతులంతా ఈనాడు నివ్వెరపోతే ఏంలాభం?

## బోర్డుల కలిపారు.

ఉత్తరవిశాఖ ఒకబోర్డున్నూ, దక్షిణవిశాఖ రెండుబోర్డులున్నూ, కలిపి ఒకబోర్డు చేశారు. 21 లక్షన్న తాలూకాలమీద ఒకబోర్డు పెత్తనం ఎంతనిర్దుష్టంగా ఉంటుందో! వార్త ఆర్కాటు బోర్డులు రెండుగూడా కలిపారు. నెల్లూరువంతు ఎప్పుడో!

### అఖిల భారత రైతుసంఘ సభ

కాంగ్రెసు సంఘములకును, రైతు సంఘములకును, ఆ వాద సంఘములకును మధ్యనున్న వివాదములగురించి చర్చించుటకు జూలై 16 వ దిన మాచిపురమునందు భారత రైతుసంఘసభ జరుగును.



రాజాజీ!

ఋణచట్టనిర్మాణంలో జమీందారులు, ధనవంతులు, ప్రయోగించిన వ్యూహాల నన్నిటిని భేదించుకొని బ్రతికి బైటబడ్డ ప్రధానామాత్యులు రాజగోపాలాచార్యులుగారు—

రాజాజీ!

ఉ॥ ధీరతతోడ నీ రథము తీవ్రగతిన్ ప్రతిపక్ష కృష్ణమాచారిపయిన్, కుబేర ధన సామ్యుడు ముఖ్యుడు చెట్టినాడుపై,
పేరముతోడ ధీకొనిన పేలటుపై, నల కృష్ణరావుపై,
వారక రెడ్డినాయ్డు కటువాక్యము పైనను, శాస్త్రి ఘాటిపై,
ధీరత లేక వేగ నడిపించియు మా ఋణభారచట్ట మీ
తీరునసైన దెచ్చి ఋణతీవ్రత క్రుంకెడి నట్టి రైతు సంసారములన్ మిగుల్ప కృషిసల్పిన నీ మృదు మాధురీ వచో
పూర మనన్యమోయి! ఋషిపుంగవ వియ్యపుకాడ! నిన్ను మా
వారలు సన్నుతింత్రు ఋణభార పరిష్కృత చిత్త వృత్తితోన్॥

—రైతు.

## నెల్లూరు ముచ్చట్లు.

(విమర్శకుడు.)

### ఉత్తరబోర్డు

ఉత్తరబోర్డు ఆయన్ను విషయంలో యమధర్మరాజుకు- చిత్రగుప్తుడికి తగరయవచ్చేట్టుంది. ఈ ఆక్షేపలు ఎవరినెత్తిన బడతవో!

ఉత్తరసభ్యులు కొందరు పార్టీ క్రమశిక్షణకు లొంగకుండా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు తమ శక్తిసామర్థ్యాలవల్ల తాము గెల్చామని అనుకొంటున్నారు కాబోలు! అట్లయితే హిరణ్యకశిపుడి వరాలుండే నాయుడుగారి పతనానికి, మద్యప్రకర్తుల క్రిందిబంతిలో ఉండే రాజాగారి ఫల్టీకి కారణమేమంటారు!

బాబూ! పాపాత్ములు కల్పించడానికి కొంత ప్రాపుతు సృష్టించారని ఎరిగిగూడా ఇంత విచారం బడితే ముందు ముందు కాలంలో ఏలా మెలగగలరో కొంచం ఆలోచించవలెండి!

స్వార్థపరత్వం మానండి- అధికారకాంక్షను వదలండి-

అధికారాలు దొరికితే ఒప్పొయిస్తామని వద్దా రా! ప్రజానేత కేర్దామని లద్దా రా!

ఇది ఒకుడుడుసకాలం స్వార్థపరత్వంలో మునిగినందున్న భోళ్ళిలంత మహాపర్వతంగూడా చిలు గాలికి గడగడ వణికిపోయింది.

కోలాహలోగ్‌ను చెప్పకున్నంత మంచి గా మిత్రుల కెందుకు ప్రజలు చెప్పకోవడం లేకో గమనించండి. మిత్రుల్లాగాలైటి చెప్తున్నాం మేలుకోండి—

గోయిందన్నగారూ! ఈకుక్కతోక బట్టుకొని గోదావరియీదేదీ! కుటుంబకలహాలు శాశ్వతంగా ఉంటవా! ఇవి కుటుంబ కలహాలుగూడా కావు సుమా! ప్రణయకలహాలు. ఇకనైన తెలుసుకోయ్యా!

ఇంతకాలం ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలావు- నీ ఆశ్రితులచేత గూడా మంచివాడనని పించుకొన్నావు. అధికారాంతంలో ఎందుకు బాబూ! ఏకీ గబ్బు వ్యామోహం!

ఏకొంతకాలం అనుభవించావు రాజాధిరాజులమారిరి అన్నిసుఖాలు. ఈవృద్ధాప్యంలో అవసర విశ్వాసఘాతుకాలెందుకు తెస్తావు!

ఇంతేనా నాకెందుకు

"అడుగనివానికీవ హితము ఆడినట్లని వాని కన్న మిన్నైనను అవివేకిలేడు."

సార్ల వెంకటేశ్వర్లుగారు రచించిన "నీటి రహస్య" అను గ్రంథమును నైజాం ప్రభుత్వం వారు నిషేధించిరి.

* * *

ఆరునెలలలోపుగ ఒక్కసారిగా సౌకర్యములను మంత్రులు యేర్పాటుచేశారని, కాంగ్రెస్ ప్రభుత్వము శాంతియుతమైన కార్యక్రమములో నికి దిగుచున్న కారణము విషయమును గురించి అనుమానపడ నవసరము లేదనియు, మంత్రులు సకలమును తలక్రిందులు చేయవలెనన్న, ఒక్క నిర్మాణ కార్యక్రమమునందే వారికట్టి యధికారము కలదనియు డా॥ పట్టాభి గారు వాక్రుచ్చుచున్నారు.

## కాంగ్రెసు మంత్రుల కార్యకలాపాలు

—(౦)—

మొదటి పేజీ కొరవ.

### బొంబాయిలో వయోజనవిద్య

వయోజన విద్యావిషయమై, తగుసలహా నిచ్చుటకుగాను డా॥ క్లిఫర్డుమాన్ పార్టుగారి యధ్యక్షతను ఒక ఉపసంఘము ఏర్పాటుచేయబడెను.

* * *

### మధ్యరాష్ట్రంలో కనెన్నిచట్టం.

మధ్యరాష్ట్రములో ఎగ్రిమెంటు చట్టమునకు గవర్నరుగారు సమ్మతినిచ్చిరి. వారికిక్రింది రైతులచే వెట్టిచేయించుకొను పద్ధతిని యీ చట్టము తొలగించుచున్నది. వెట్టిచేయించుకొనుట నేరము. ఈ నేరమునకు ఆప్రాంతిమునున్నవారికి 20 రెట్లు పెంపుదలగాని, వారిపరముల నిర్ణయము కీలుగాకపోయిన రు 100 అపరాధము గాని విధించి రైతునకు పరిహారముగా ఇప్పించెదరు.

* * *

పంచాయితీల ఫండునుండి వార్తాపత్రికలకు చెల్లించకూడదను ఉత్తర్వును రద్దుచేయు విషయమై మద్రాసు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

* * *

బొంబాయి రాజధానిలో నిరుద్యోగము ఎంత ప్రబలియున్నది విచారించి తన్నివారణకు తగు సలహాలు యిచ్చుటకు మంత్రివర్గమువారొక కమిటీని నియమింపవలెనని బొంబాయి శాసనసభలో తీర్మానము గావించబడెను.

* * *

### మదరాసు మంత్రివర్గమునకు యూరోపియనుల అభినందనము.

మదరాసు మంత్రివర్గమువారి పరిపాలనను గురించి యూరోపియన్ అసోసియేషను వార్షిక సమావేశమున లాంగ్లీగారిటుల తెలిపిరి:—

"మదరాసు ప్రభుత్వము అతివాదులకు ఆశ్చర్యము కలిగించుచున్నది. ప్రస్తుతప్రభుత్వము చేయుచున్నపనులను రెండు అంశములక్రింద విభజించవచ్చును. పరిపాలనా కార్యనిర్వహణము, శాసనసభా కార్యనిర్వహణము. శాసనసభా కార్యనిర్వహణముకంటే కాంగ్రెసు ప్రభుత్వం సాగించుచున్న పరిపాలనా కార్యనిర్వహణము యూరోపియను అసోసియేషనువారికి సంతృప్తి కలుగజేయుచున్నది. ఈ అర్థమువిషయమై ప్రధానమంత్రి ఎక్కువ శ్రద్ధవహించుచున్నారు. కార్మిక సమస్యల విషయమై కాంగ్రెసు ప్రభుత్వవైఖరిలో యూరోపియను అసోసియేషనువారు ఏకీభవించుచున్నారు.

* * *

మద్రాసురాష్ట్రమున గ్రామపత్రికలు చిన్న చిన్న కరపత్రములు ప్రవేశపెట్టి, వాటిని వ్యాప్తిచేయు విషయము ఆలోచించుచున్నారు.

* * *

మధ్యరాష్ట్రములో దేశాభివృద్ధి కార్యములకు రు 10 లక్షలు శాంక్షను చేయబడుచున్నది.

---

నెల్లూరు జిల్లాబోర్డు పాఠశాల అధ్యక్షులు ఆ పదవినుండి విరమించుకొను 30—11—1936 తేదీన జిల్లాబోర్డు పాఠశాలలలో ఉపాధ్యాయులు 41 మంది బదిలీ చేయబడిరని మద్రాసు అసెంబ్లీలో కె. [illegible]గారి ప్రశ్నకు విద్యాశాఖామంత్రిగారు జవాబిచ్చిరి.

## నెల్లూరుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు.

ఈదిగువ సమాచుపరచిన ప్రకారం జిల్లా కాంగ్రెసుసంఘపు ఎన్నికలు జరుగవలసియున్నది. అభ్యర్థులుగా నిలువదలచువారు నిర్ణీతస్థానములకు ప్రతి ధరఖాస్తునకు ఒక రూపాయి రుసుము పంపవలెను. దరఖాస్తు రుసుము పోస్టు ద్వారా పంపవచ్చును. రుసుములేని ధరఖాస్తులు అంగీకరింపబడవు.

నిరోధకవర్గముల జాబితా ఈనెల 8 వ తేదీ జిల్లా కాంగ్రెసు ఆఫీసునందును, కనిగిరి కాంగ్రెసు ఆఫీసునందును, కావలి కాంగ్రెసు ఆఫీసునందును, గూడూరు కాంగ్రెసు ఆఫీసునందును ప్రకటించబడును.

ధరఖాస్తులు అంగీకరించినను, అంగీకరించకపోయినను రుసుము వాపసుచేయబడదు

ఖద్దరునియమముగా ధరించుచున్న కాంగ్రెసు సభ్యులుమాత్రమే అభ్యర్థులుగా నిలుచుటకు అర్హులు

8—2—38 తేది జిల్లాకాంగ్రెసుసంఘ నిరోధక వర్గముల జాబితా ప్రచురించుట.

12—2—38 తేది ఉదయము 7 ఘంటలు మొదలు సాయంత్రము 6 ఘంటలవరకున్నూ

13—2—38 తేది ఉదయము 7 ఘంటలు మొదలు సాయంత్రము 4 ఘంటలవరకున్నూ

నామినేషనులు జిల్లాకాంగ్రెసు చేరుగా పుచ్చుకొనబడును.

13—2—38 తేది సాయంత్రము 4 ఘంటలు మొదలు నామినేషన్ల పరిశీలన.

## నెల్లూరు మునిసిపల్ ప్రకటన

### సవరణ

31-12-37 తేది జమీన్‌రైతు పత్రికలో 12 పేజీలో నీటియొక్కయు, మురికికాల్వల యొక్కయు పన్ను హెచ్చించుటను గురించి ప్రకటింపబడియున్న నెల్లూరు మునిసిపల్ వారి ప్రకటనలో "మునిసిపల్ పరిధిలోనుండు గృహములమీద విధించియుండు నీటియొక్కయు, మురికికాల్వలయొక్కయు పన్నును అర్ధసంవత్సరమునకు నూటికి రు 3½ నుండి రు 4½ లకు జాస్తిచేసి 1-4-38 తేది లగాయతు అమలులోనికి తెచ్చుటకు తీర్మానించియున్నారు." అని యున్నది. రు 3½ ల నుండి రు 4½ లకు అనుటకు బదులు రు 3 నుండి రు 4½ వరకు అని చదువుకొనవలెను.

సి. నరసింహం
నెల్లూరు మునిసిపల్ కమీషనరు.

---

14—2—38 తేది నిఖర అభ్యర్థుల జాబితా ప్రకటన.

నిర్ణయించిన ఫారముయొక్క నమూనామీద సక్రమముగా అభ్యర్థిధరఖాస్తులు భర్తీ చేయవలెను.

ధరఖాస్తు ఫారాలు జిల్లాకాంగ్రెస్ ఆఫీసులో దొరుకును.

26—2—38 }
28—2—38 } ఎన్నికలు.

28-2-38 ఓట్లులెక్కించుట.

బొమ్మా శేషురెడ్డి,
ఎలక్షన్ ఆఫీసరు.




తెలుగు అద్వితీయ ఫిలింరాజం.

# కృష్ణ జరాసంధ

చిత్రపు నరసింహారావుగారి
ఆధ్వర్యాన షూటింగు
పూర్తి అయింది—

విడుదల - మార్చిలో.

తారాగణము.

జరాసంధ :— గగ్గయ్య
కృష్ణ :— కొచ్చర్లకోట
దుర్జయ :— కె. సత్యనారాయణ
కార్తికేయ :— రామకృష్ణశాస్త్రి
భీమ :— లక్ష్మయ్య
సహదేవ :— బ్రహ్మయ్య

రాజమ్మ
దుర్గాకుమారి
అంజనీబాయి

Apply For Booking:—
**Jaya Films Ltd.,**
*Mirjapurhouse, Mylapore MADRAS.*

సెంట్రల్ స్టూడియోస్ వారి తెలుగు టాకీ రత్నము.

# తుకారాం



సి. యస్. ఆర్. ఆంజనేయులు, సురభి కమలాబాయి, బాలసరస్వతి ఆంధ్ర సినిమా నాటక రంగములలో ఆంధ్రుల అభిమానము చూరగొన్న ప్రసిద్ధతార లింకెందరో యీ టాకీలో పాల్గొన్నారు.

ఆంధ్రనాటక రంగమున తుకారాం ఆబాల గోపాలము ఎరింగినదే; తుకారాం పాత్రవహించుటకు అద్వితీయుడగు నటకునితో,

క్రొత్త పద్ధతితో సాంకేతిక ప్రవీణుల పరిశీలనక్రింద తయారు చేయబడినది.

చిత్రములో సి. యస్. ఆర్. అమృత గానము, సురభి కమలాబాయి అద్భుత నటనా చాతుర్యము,

బాల సరస్వతి దయానీయమైన భూమిక, ఇతర నటీనటుల నటనా సమర్థత మిమ్ములను ముగ్ధులను చేయగలవు.

పాండురంగ భజన యీ చిత్రంలో ఒక ప్రత్యేక ఆకర్షణ.

ప్రతివారును తప్పక చూడవలసిన చిత్రము.

ఆంధ్రదేశ మంతటను విజయ స్వాగతాలు అందుకొంటున్నది.

మీమీనగరములలోని థియేటర్లలో విడుదలకై వేచియుండుడు.

For Booking Apply to:

## Central Studios Ltd.,

COIMBATORE.

Printer Publisher, and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, 92 Danduvari St, Nellore.